# ఏఎంఎల్: రక్త కణాలు తక్కువగా ఉన్నప్పుడు జ్వరం, ఏపీఎల్ హెచ్చరిక సంకేతాలు

AML: fever when blood counts are low, and warning signs of APL

| తెలుగు | ENGLISH |
| --- | --- |
| **కీమోథెరపీ తర్వాత జ్వరం — ఇది అత్యవసరం** | **Fever after chemotherapy is an emergency** |
| కీమోథెరపీ తర్వాత ఇన్‌ఫెక్షన్లతో పోరాడే తెల్ల కణాలు చాలా తగ్గిపోతాయి; చిన్న జ్వరం కూడా కొన్ని గంటల్లోనే ప్రమాదకరంగా మారవచ్చు. | After chemotherapy the white cells that fight infection fall very low; even a mild fever can become dangerous within hours. |
| ఒంటి వేడి 38 డిగ్రీల సెల్సియస్ (100.4 డిగ్రీల ఫారెన్‌హీట్) లేదా అంతకంటే ఎక్కువ ఉంటే, లేదా చలి, వణుకు వస్తే — వెంటనే ఆసుపత్రికి రండి. ఉదయం దాకా ఆగకండి. | A temperature of 38°C (100.4°F) or more, or chills and shivering: come to hospital at once. Do not wait until morning. |
| జ్వరం మాత్ర వేసుకుని ఇంట్లో ఆగిపోకండి; ముందు ఆసుపత్రికి రండి. | Do not take a fever tablet and wait at home; come to hospital first. |
| ఆసుపత్రికి చేరిన గంటలోపే రక్త పరీక్షలు తీసి, సిర ద్వారా యాంటీబయాటిక్ మొదలుపెట్టాలి. | Within an hour of reaching hospital, blood tests should be taken and antibiotics started through a vein. |
| ఆసుపత్రి ఫోన్ నంబరు, మీ చికిత్స వివరాల పత్రం ఎప్పుడూ దగ్గర ఉంచుకోండి. | Always keep the hospital phone number and your treatment summary with you. |

| తెలుగు | ENGLISH |
| --- | --- |
| **జ్వరం లేకపోయినా వెంటనే రావలసినవి** | **Come at once, even without fever, for** |
| ఆయాసం, ఛాతీ నొప్పి, కళ్లు తిరగడం, మగతగా ఉండడం | Breathlessness, chest pain, dizziness or drowsiness |
| ఆగని ముక్కు లేదా చిగుళ్ల రక్తస్రావం, మూత్రంలో రక్తం, నల్లటి మలం | Nose or gum bleeding that will not stop, blood in the urine, or black stools |
| తీవ్రమైన తలనొప్పి, చూపులో మార్పు, అయోమయం | A severe headache, a change in vision, or confusion |
| ఆగని వాంతులు లేదా విరేచనాలు — నీళ్లు కూడా తాగలేకపోవడం | Vomiting or diarrhoea that will not stop, so that you cannot keep fluids down |

## ఏపీఎల్ — హెచ్చరిక సంకేతాలు

## APL: the warning signs

ఏపీఎల్ (ఎక్యూట్ ప్రోమైలోసైటిక్ లుకేమియా) ఏఎంఎల్‌లో ఒక రకం; ఇందులో రక్తం గడ్డకట్టే శక్తి తగ్గి, ఉన్నట్టుండి రక్తస్రావం జరగవచ్చు.

APL (acute promyelocytic leukaemia) is a type of AML in which the blood loses its ability to clot, so bleeding can start suddenly.

కారణం లేని కమిలిన మచ్చలు, చర్మంపై ఎర్రటి చుక్కలు, చిగుళ్ల రక్తస్రావం, ఎక్కువ నెలసరి రక్తస్రావం

Unexplained bruises, red pinpoint spots on the skin, bleeding gums or heavy periods

ఇవి ఉంటే అదే రోజు రక్త కణాల లెక్క, రక్తం గడ్డకట్టే పరీక్షలు చేయించుకోండి.

If you have these, have a blood count and clotting tests the same day.

ఏపీఎల్ అనుమానం రాగానే, పరీక్ష నిర్ధారణ రాకముందే ఏ.టి.ఆర్.ఏ. మాత్రలు మొదలుపెడతారు — ఈ తొందరే ప్రాణాలు కాపాడుతుంది.

As soon as APL is suspected, ATRA tablets are started before the test confirms it: this speed saves lives.

సమయానికి చికిత్స అందితే ఏపీఎల్ ఎక్కువగా నయమయ్యే రక్త క్యాన్సర్లలో ఒకటి.

Treated in time, APL is one of the most curable blood cancers.

## ఏపీఎల్ చికిత్స సమయంలో

## During APL treatment

మొదటి వారాల్లో జ్వరం, ఆయాసం, ఒళ్లు ఉబ్బడం, ఒక్కసారిగా బరువు పెరగడం కనిపిస్తే వెంటనే చెప్పండి — ఇది మందులకు శరీరం చూపే ఒక ప్రతిచర్య (డిఫరెన్షియేషన్ సిండ్రోమ్) కావచ్చు; స్టెరాయిడ్‌తో తగ్గుతుంది.

In the first weeks, tell the team at once about fever, breathlessness, swelling or sudden weight gain: this may be a reaction to the medicines (differentiation syndrome), which a steroid treats.

రోజూ ఒకే సమయానికి బరువు చూసుకుని రాసుకోండి.

Weigh yourself at the same time every day and write it down.

ప్లేట్‌లెట్లు, రక్తం గడ్డకట్టే పదార్థం (క్రయో) తరచుగా ఎక్కించాల్సి వస్తుంది — రక్తదాతలను ముందే సిద్ధం చేసుకోండి.

Platelet and clotting-factor (cryo) transfusions are often needed: arrange blood donors in advance.

**సారాంశం:** కీమోథెరపీ తర్వాత జ్వరం, చలి, వణుకు వస్తే వెంటనే ఆసుపత్రికి రండి — గంటలోపు యాంటీబయాటిక్ అవసరం. కారణం లేని కమిలిన మచ్చలు, రక్తస్రావం ఉంటే అదే రోజు రక్త పరీక్ష చేయించుకోండి; ఏపీఎల్ అనుమానం రాగానే ఏ.టి.ఆర్.ఏ. మొదలుపెడతారు. సమయానికి చికిత్స అందితే ఏపీఎల్ నయమవుతుంది.

**In short:** Fever, chills or shivering after chemotherapy: come to hospital at once; antibiotics are needed within an hour. Unexplained bruises or bleeding: have a blood test the same day; ATRA is started as soon as APL is suspected. Treated in time, APL is usually curable.

**డాక్టర్ హరిత చిరమన** · Dr. Haritha Chiramana, MD, DM
C.R. Reddy Cancer Center, C.R. Reddy Superspeciality Hospital, Leela Mahal Road, Nellore · 0861 232 5344 · WhatsApp +91 79896 42272

ఈ కరపత్రం సాధారణ అవగాహన కోసం మాత్రమే; మీ వైద్యుల సలహాకు బదులు కాదు.
For general awareness only; it does not replace your doctor’s advice.

drhharitha.co.in/handouts/aml-fever-low-counts-and-apl-warning-signs-telugu